REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

10-2-67 శుక్రవారం

ఎలెక్షన్ ప్రచారానికి
జండాలు — బాడ్జీలు
బేనర్లు — ఓటుగుర్తులు
అన్ని చిహ్నములతో
గుడ్డతోను - పేపరుతోను
అమ్మబడును.
మాడరన్‌స్టోర్సు
ట్రంకురోడ్డు (ఫోన్ : 421) నెల్లూరు

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు


సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 6

666
ఇదే యిప్పటి మా ఫోన్ నెంబరు!
264 కాదు; 666
కాల్ గ్యాస్ స్టౌల ఫోన్
★ ★ ★
రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు — నెల్లూరు.

## లోపలి విశేషాలు

★ ఆత్మకూరు చేయిజారిపోయినట్లేనా?
★ కావలిలో రంగాగారివేదికమీద తిరుగుబాటు కాంగ్రెస్ కార్యదర్శి పలవరింపు!
★ ఉదయగిరిలో కోవి దురదృష్టమా? ధనెంకుల అదృష్టమా?
★ నెల్లూరులో దీపం కొడిగట్టినట్లేనా?
★ మళ్లీ జనసంఘాన్ని వదిలేశారా?
★ కోవూరులో కమ్యూనిస్టు జండాలతో కాంగ్రెస్ బలగం!

రాపూరులో పరుగు పందెం ప్రారంభమైంది!



మా హైదరాబాదు విలేఖరి వృత్తాంతం

# గుంటూరుజిల్లాపరిస్థితి

## నరసారావుపేటలో ఎన్నికల వేడి

మన అన్ని జిల్లాల్లోకి గుంటూరు పెద్దది. 30 లక్షలకుపైగా జనాభా గలది. 24 శాసన సభస్థానాలు ఉన్నాయి. మిగత జిల్లాల్లో వలెనే ఇక్కడకూడా కాంగ్రెస్ వాదులు ముఠాలవారీగా చీలి ఉన్నారు.

జనప్పటికీ కాంగ్రెస్ టాకట వలాన్ని బట్టి కాంగ్రెస్ అభ్యర్థులు కనీసం పది నియోజకవర్గాల్లోనైనా గెలువక పోరని అందరూ అంగీకరిస్తున్నారు. మూడు పక్షాలు— కాంగ్రెస్, స్వతంత్రపార్టీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు-సమానంగా ఈ 24 స్థానాలను పంచుకున్నా ఆశ్చర్య పడనవసరంలేదు.

ఈ పరిస్థితి ఎవరికీ ఆశ్చర్యాన్ని కలిగించడంలేదు. పాగాకు సంపదతో సుఖంగావున్న మధ్యతరగతిగల ఈ జిల్లాలో పార్టీల కక్షలు జోరుగా ఉండడంలో ఆశ్చర్య మేముంటుంది?

కాని ఈ జిల్లాలో నేటి రాష్ట్రమంతటాకూడా అందరి దృష్టుల నాకర్షిస్తున్నది నరసారావుపేట అసెంబ్లీ నియోజకవర్గం.

రెండు సంవత్సరాలక్రితం, అంతకు పూర్వం పది సంవత్సరాలు తనకు నాయకుడుగావున్న నీలం సంజీవరెడ్డిపై తిరుగుబాటుచేసి, రాష్ట్రమంతటు రాజకీయబలాన్ని సేకరించి, మరొకసారి ముఖ్యమంత్రి పదవిని వహించాలని కృతనిశ్చయంతోనున్న కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఈ నియోజకవర్గంనుంచే పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థి స్వతంత్రపార్టీకి చెందిన కొత్తూరు వెంకటేశ్వర్లుగారు. ఇతనిని కమ్యూనిస్టుపార్టీ వామపక్షం పూర్తిగా బలపరుస్తున్నది. మితవాద కమ్యూనిస్టులుకూడా బలపరుస్తున్నారనే చెప్పవలసివుంటుంది జనసంఘం మద్దతుకూడా అయనకే వుంది.

క్రితం ఎన్నికలలో స్వతంత్రపార్టీ పక్షాన ఫిరంగిపురం నియోజకవర్గంలో బ్రహ్మానందరెడ్డిగారితో పోటీ పడి అపజయం చెందిన జాగర్లమూడి చంద్రమౌళి, వెంకటేశ్వర్లుగారి ఎన్నికల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు. ఫిరంగిపురం నియోజకవర్గమిప్పుడులేదు. ఇతరజిల్లాలో

— కొరవ 6వ పేజీలో



అల్లూరు నియోజకవర్గ ఓటర్లకు

### విజ్ఞప్తి

మహాశయులారా!


విద్యావంతుడు - యువకుడు - అభ్యుదయ భావాలు కలిగిన సామ్యవాది - నిరాడంబర ప్రజాసేవకుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి మన నియోజక వర్గమునుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయు చున్నారు. వారు శాసనమండలి సభ్యుడుగా మండల సమస్యలపట్ల కృషిచేశారు. కరివెన రైతు సత్యాగ్రహములో పాల్గొని జైలులో నిర్బంధించబడ్డారు. విజ్ఞులైన ఓటరు మహాశయులు

"సైకిల్" గుర్తుమీద ముద్రవేసి

శ్రీ బెజవాడ పాపిరెడ్డిని

ఎన్నుకొని ప్రజావిజయము చేకూర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

—నియోజకవర్గ ఎన్నికల కమిటీ.



రేడియో స్కీము

(ప్రారంభము : 30-1-67)

రూ. 20/- లకే రూ. 300/- లు విలువగల ట్రాన్సిస్టర్ రేడియో (పోర్టబుల్ లేక టేబుల్‌మోడల్ లేక కరెంటు రేడియో పొందవచ్చును.)

రూ. 20 లు చొప్పున 16 వాయిదాలు
ప్రతి నెల 12-వ తేది "డ్రా"

మెంబరుగా చేరదలచుకున్నవారు వెంటనే రూ. 20/- లు M.O. ద్వారాగాని, నేరుగాగాని ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

శ్రీ వెంకటేశ్వర రేడియో స్కీము నెం 2 రు.

శ్రీ వెంకటేశ్వర రేడియో ఎలక్ట్రికల్స్
ట్రంకురోడ్డు—నెల్లూరు

Dealers in : H. G. E. C. Sireo, U. M. S. Grundig
RADIOS AND TRANSISTORS.



## కోవూరు నియోజకవర్గం

# ఎవరేమిచేసినా ప్రజాసానుభూతి వుంది- వెంకురెడ్డి గెల్చితీరుతారు!

## ధనికులు, భూస్వాములే ఎర్రజెండాలతో వూరేగితే నష్టం పేద మధ్యతరగతులకా?

కోవూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వేమా రెడ్డి వెంకురెడ్డిగారికి విజయ వాతావరణం ఏర్పడేనరికి, విద్రోహకాండ పుష్పతంగా ప్రారంభమైంది. జి. సి. కొండయ్య, వెంకురెడ్డి వర్గీయులను ఓడించడం అనంవారి లక్ష్యంగా చెప్పబడుతున్నది. అందువల్లనే యీ రెండు నియోజకవర్గాలలో యీ వర్గంవారి కేంద్రీకరణ తీవ్రంగావున్నది. కావలి నియోజకవర్గాన్ని అనం వెంకురెడ్డిగారు వంచుకొని కోవూరును దువ్వూరు బలరామరెడ్డికి వదలినట్లుంది.

కోవూరు నియోజకవర్గంలో అనంవారి పలుకుబడి కొంతవరకు పనిచేసేఫిర్కా బుచ్చిరెడ్డిపాలెం. మామూలుగాకూడా ఈ ఫిర్కా కాంగ్రెసుకు బలహీనమైనదే. 1962 లో ఈ ఫిర్కాలో కమ్యూనిస్టు అభ్యర్థి కంటే కాంగ్రెస్ అభ్యర్థికి 2 వేల ఓట్లు తక్కువవచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దశరథరామరెడ్డికి 8001 వస్తే, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బసవారెడ్డి శంకరయ్యకు 10289 వచ్చాయి. కుడితిపాళెం గుడివల్లిపాడు, సోమరాజపల్లి, మైపాడు, కొరుటూరు:లోతప్ప కాంగ్రెస్ అభ్యర్థికి మరే పూళ్ళోనూ మెజారిటీరాలేదు. ఈసారి ఈ ఫిర్కాలో ముఖ్యులైన శ్రీ దువ్వూరు బలరామరెడ్డి, వారికి సంబంధించినవారు కాంగ్రెస్‌కు వ్యతిరేకం చేస్తున్నారు. గతవర్యాయానికి, ఈసారికి ప్రతికూలమైన అంశం యిది. కాని అనుకూలమైనవి కూడా వున్నాయి. కమ్యూనిస్టుఅభ్యర్థి బలహీనత, ఆపార్టీలో చీలికలు; గతపర్యాయం కాంగ్రెస్‌కు వ్యతిరేకంచేసిన కొందరు ఈసారి అనుకూలంకావడం; శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు కాంగ్రెస్‌పక్షంగానే నిలవడం యివన్నీ అనుకూలాలు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గత ఆదివారంరోజు శ్రీయుతులు పొన్నలూరు వీరరాఘవరెడ్డి, కూకటి

—కొరవ 11 వ పేజీలో

## మా ప్రత్యేక విలేఖరి పరిశీలన

# గూడూరు పరిస్థితి

## జెండాలు, తోరణాలే గీటురాయిఅయితే స్వతంత్ర అభ్యర్థిదే గెలుపు- ప్రజాహృదయాలు, ఓట్లు పరిగణనైతే సిద్ధయ్యానాయుడుగారిదే విజయం!

గూడూరు నియోజకవర్గంలో అట్లా ఒక్కసారి తిరిగివచ్చాను– అంతాచూచిన తర్వాత, విన్నతర్వాత, తెలుసుకున్న తర్వాత నేనొక నిర్ణయానికొచ్చాను: జెండాలు, తోరణాలే ఓట్లయితే, ఆ అడంబరమే పలితానికి గీటురాయి అయితే స్వతంత్ర అభ్యర్థి–కాదు, కాంగ్రెస్ విద్రోహనంఘం అభ్యర్థి– శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి గెలవాలి; ప్రజాహృదయాలు, ప్రజాభిప్రాయం సూచనైతే శ్రీ సిద్ధయ్యనాయుడుగారు ఘనవిజయం పొందాలి. గూడూరు నియోజకవర్గంలో నేనేకాదు, ఎవరు పర్యటించినా ఈ నిర్ణయానికి రాకతప్పదేమో.

గూడూరు నియోజకవర్గమంటే జిల్లా పరిషత్తు ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారిది; అంటే ఏ. సి. మీద జరిగిన వివ్లవానికి న్యాయకత్వం వహించిన చంద్రశేఖరరెడ్డి గారిది. అందువల్ల గూడూరు నియోజకవర్గంమీద చంద్రశేఖరరెడ్డి ప్రత్యర్థుల కేంద్రీకరణం ఎంత తీవ్రంగా వుంటుందో వూహించవచ్చు. ఇది సిద్ధయ్యనాయుడుగారి ఎన్నిక కాదు; చంద్రశేఖరరెడ్డి ఎన్నిక. ఇందులోని నిజ జయాపజయాలు సిద్ధయ్యనాయుడు– రామచంద్రారెడ్డిగారలవి కావు, అనంవారు– చంద్రశేఖరరెడ్డి గారలవి. స్థానికంగా వేమారెడ్డి – నల్లపరెడ్డి ప్రతిష్ఠా సమస్యగావచ్చు; ప్రస్తుతం గూడూరుటవునుకు సంబంధించి సిద్ధయ్యనాయుడు– ఎస్. వి. కృష్ణారెడ్డి ప్రతిష్ఠా సమస్యకావచ్చు; జిల్లా స్థాయిలో మాత్రం దీనికి ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యతవున్నది. ఈ ఫలితంమీద చంద్రశేఖరరెడ్డి రాజకీయ భవితవ్యం ఆధారపడి వున్నది.



ఇక ఎన్నికవిషయం: పోరాటం హోరాహోరీ అయినదే; సందేహంలేదు. ప్రత్యర్థులు–అంటే స్వతంత్ర అభ్యర్థి పక్షంగా– డబ్బు బాగ వెదజల్లుతున్నట్లుంది; ముఖ్యంగా ప్రచారాడంబరాలకు. గూడూరు టవునులో తోరణాలు, జెండాలు నేత్రపర్వం చేస్తున్నాయి. స్వతంత్ర అభ్యర్థి మామూలు రంగుకాగితంకాకుండా, పోలిథీన్ కాగితం మీద సైకిల్ ముద్రలుగుద్ది, వీధులలో ఎండతేకుండా, మంచుపడకుండా కట్టి వున్నారు. బస్సులలో వచ్చే పోయేవారు వీటినిచూచి భ్రమపడక తప్పదు. కాని వాటివిలువ, ప్రయోజనం భ్రమింపజేసేంత వరకేనని నా అభిప్రాయం.

స్వతంత్ర అభ్యర్థి ఎన్నికభారాన్నంతా సిద్ధారెడ్డిగారు భుజాన వేసుకున్నట్లున్నది. స్వతంత్రఅభ్యర్థి ఎలక్షన్ కార్యాలయమే వీరి యిల్లా అనికూడా అనిపిస్తుంది. వీరు కేవలం సిద్ధయ్యనాయుడుగారిమీద వున్న వ్యక్తిగత ద్వేషంతో సాధింపుకు పూనుకున్నట్లుగావుంది. ఇది కులతత్వంగా పరిణమించింది. ఈ వ్యక్తిగత ద్వేషంగాని, కులతత్వంగాని గూడూరు టవునుకే పరిమితం. ఈ వర్గంవారు కులతత్వంతో ప్రచారానికి దిగడం, తక్కిన కులాలవారిని జాగృతులను చేసినట్లుంది. ఏ కులతత్వంతో వీరు సిద్ధయ్యనాయుడుగారిని దెబ్బదీయదలచారో, ఆ కులతత్వమే వీరికి ఎదురుదెబ్బ తీస్తున్నది. పోనీ వీరు లేవదీసిన ఆతత్వంలో ఆ కులంవారైనా పూర్తిగా పడినారంటే అదీ లేదు. పొన్నలూరువాళ్లు ఎంతో హుందాగా, ఎంతో దూరదృష్టితో, ఎంతో సుహృద్భావంగా, ఆదర్శంగా, హృదయపూర్వకంగా సిద్ధయ్యనాయుడుగారికి చేస్తున్నారు. శ్రీ నెలబల్లి సుందరరామరెడ్డి బోలెవాళ్లెంత

—కొరవ 12 వ పేజీలో


## నెల్లూరు పార్లమెంటు స్థానానికి

### స్వతంత్రపార్టీ అభ్యర్థి

# మేరిగ రామకృష్ణయ్యగారిని

## అధిక మెజారిటీతో గెల్పించండి



అఖిల భారత స్వతంత్ర పార్టీ మాన్యనాయకులు శ్రీయుతులు రాజాజీ- రంగాగారల ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా **శ్రీ మేరిగ రామకృష్ణయ్య**, ఎం. ఏ., పోటీచేస్తున్నారు. శ్రీ రామకృష్ణయ్య విద్యాధికుడు. ఇప్పుడు పార్లమెంటుకు పోటీచేస్తున్న మిగతా అభ్యర్థులందరికన్నా కూడా విద్యాధికుడు, ఉత్సాహశీలిఅయిన కార్యకర్త: సేవాసక్తుడు.

నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో రాపూరు - ఆత్మకూరు- అల్లూరు - కోవూరు - నెల్లూరు - సర్వేపల్లి - గూడూరు అసెంబ్లీ నియోజక వర్గాలు చేరివున్నాయి. శ్రీ రామకృష్ణయ్యగారికి యీ నియోజకవర్గాల్లో యెంతో అనుకూల వాతావరణం యేర్పడివుంది. వ్యక్తిగతంగా ఓటర్లందర్నీ కలుసుకోవడం కష్టతరమైన విషయం. మన అభిమానులు - కార్యకర్తలు సహకారాన్నందించి **నక్షత్రం గుర్తుకే** ఓట్లువిప్పించి, యిద్ధి అక్షరైన శ్రీ రామకృష్ణయ్య విజయానికి చేయూత నివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

భవదీయుడు,

**పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి,**

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు.

